సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 20 ఏప్రిల్ 2025 | పేజీలు 12

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా బాజా భజంత్రీల నడుమ వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి తదుపరి స్వామి వారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం శ్రీదేవి, భూదేవి

మిగతా 2లో

- అక్రమ కాసులతో అడ్డంగా ఎదిగేందుకు అడ్డదారులు
- పరుల భూములు అమాయకులకు అమ్మేసి రూ.కోట్లు గడించి
- వెన్ను దన్నుగా ఓ నేత, బడా లాడ్జ్ యజమాని?
- టచ్ చేస్తే అంతటా భూ " మోసాలే..




04

# మోస'రాజ్'!

## ( రక్త బంధాన్ని వదలని భూ కేటుగాడు )

**సక్రమంగా సమాజంలో అందరూ మెచ్చేలా ఎదుగుతాడని ఆయన తల్లిదండ్రులు పెట్టారు పేరు మెహరాజ్. కానీ సమాజంలో ఆయన చేస్తున్న భో " మోసాలు, అక్రమ కాసుల కోసం వక్రపనులు అడ్డంగా ఎదిగేందుకు అడ్డదారులు వెరసి ఆయన్ను ప్రస్తుతం సొంత రక్త బంధువులే ఆయన మెహారాజ్ కాదు మోసరాజ్ అంటూ సంబోధించే పరిస్థితి నెలకొంది. తనవి కాని భూములు లేని భూములను సైతం ఉన్నట్లుగా పాపం ఎందరో అమాయకులకు అమ్మేసి రూ.కోట్లు అక్రమంగా సంపాదించాడు.**

**అనంతపురం, మేజర్ న్యూస్**

ఈ అక్రమ సంపాదన, వక్ర పనులతో తప్పుల మీద తప్పులు చేస్తూనే వెన్నుదన్నుగా అనంతనగరంలోని ఓ ప్రముఖ రాజకీయ నేత పేరును, శ్రీకంఠం సర్కిల్ లోని ఓ బడా లాడ్జి యాజమాని పేరును



# నీరు ప్రాణాధారం

## : డిఎంహెచ్ఓ

08







## పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలి

### - స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



మన ఆరోగ్యం మన జీవితమని.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకు పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు.

మిగతా 5లో

## స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



**పుట్లూరు,మేజర్ న్యూస్ :**

పుట్లూరు మండల కేంద్రంలో నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ప్రతి నెల 3వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల ను ఉద్దేశించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఈ – చెక్ ఎలక్ట్రానిక్ వ్యర్తాలు గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి తెలిపారు. ఎలక్ట్రానిక్ వ్యర్తాలు రీ సైక్లింగ్ చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. భూమిలో కలిసిపోని ఎలక్ట్రానిక్ వ్యర్తాలు ను పోగు చేయాలని, వాటిని సేకరించి రీ–సైక్లింగ్ నిర్వహణతో కాలుష్యం కలుగకుండా నివారించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంచాయతీ కార్యాలయం సమీపంలోనూ, ఎస్సీ కాలనీ లోను మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సదుపాయాలు గురించి సిబ్బంది తో ఆరా తీశారు. ఆస్పత్రి లోని రోగులతో మాట్లాడారు. సౌకర్యాలు, అలాగే అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు కావలసిన వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ, ఇంకా మెరుగైన

మిగతా 2లో

## ఎన్టిఏ జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో ఎస్సార్ అనంతపురం విద్యార్థుల ప్రభంజనం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తాజాగా విడుదలైన ఎన్‌టిఏ జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో అన్ని కేటగిరీలలో కలుపుకొని ఎస్సార్ జూనియర్ కళాశాలల అనంతపురం విద్యార్థులు అద్భుతమైన ప్రభంజనం సృష్టించారు. శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అనంతపురం జోనల్ ఇన్ఛార్జి ఎం శివశంకర్ పాల్గొని ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరద రెడ్డి, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి మధుకర్ రెడ్డి నిరంతర ద్వారా విశిష్ట విద్య ప్రణాళిక ద్వారా మాత్రమే ఇది సాధ్యమైంది అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డీన్ రాధాకృష్ణ, ఏజీఎంలు జగన్మోహన్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, కల్పన, ప్రిన్సిపల్స్ జగదీష్ బాబు, భవాని, అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఫలితాల్లో వెయ్యిలోపు రెండు ర్యాంకులు, 2000 లోపు రెండు ర్యాంకులు, 5000 లోపు 15 ర్యాంకులు సాధించినట్లు ఏజీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.. "స్వచ్ఛ ఆంధ్ర - ఆరోగ్య ఆంధ్ర"



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. మొక్కలు నాటి నీరు పోశారు. పరిసరాల పరిశుభ్రత అనుసరిస్తూ ప్రతిరోజు వాటికి కొంత సమయం కేటాయిస్తామని, నా వంతు బాధ్యతగా స్వచ్ఛత కార్యక్రమాల కోసం శ్రమదానం చేస్తానని ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, స్టాఫ్ నర్స్ సునీత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంద్రావతి గ్రామంలో పారిశుద్ధ్యం పనులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేదంటే దోమల వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పంచాయతీ సచివాలయ కార్యదర్శి కె. యుగంధర్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శనివారం ఇంద్రావతి గ్రామంలో సచివాలయ కార్యదర్శి కె. యుగంధర్ పారిశుద్ధ్య కార్మికుల చేత పరిశుభ్రత చర్యలు చేపట్టారు. పలు కాలనీల్లో పర్యటించి ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లో మురికినీటి నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్లపై వేయరాదని తెలిపారు. మురికి కాల్వలో పేరుకుపోయిన ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కాలువల్లో మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాల పునర్వినియోగానికి చర్యలు

### ఉరవకొండ మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ అవగాహన ర్యాలీ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈ దపా ఈ- చెక్ అనే అంశంతో పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటి పునర్వినియోగానికి చర్యలు చేపడుతున్నట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, సర్పంచ్ మీనుగ లలిత, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శనివారం స్థానిక మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచాంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా పాడైన మొబైల్ ఫోన్లో, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించి, తద్వారా వాటి పునర్వినియోగానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ గడియార స్తంభం వరకు ఈ వేస్ట్ కలెక్టింగ్



అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ ఆవరణములో ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేసి దుకాణదారుల నుంచి పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించారు. స్వచాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని,2047 స్వర్ణాంధ్ర సాధనకు తమ వంతు బాధ్యత వహించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి హానికరం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పాడైన (ఈ వ్యర్థాలు) కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లు, టెలివిజన్లు తదితర ఉపకరణాలు విలువైన, ప్రమాదకరమైన పదార్థాలను కలిగి ఉంటాయని, అవి సరిగ్గా పారవేయకపోతే పర్యావరణానికి తీవ్రమైన హానికరమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జి. రామకృష్ణ అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈసారి ఈ – చెక్ అనే అంశంతో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ( ఈ – వ్యర్థాలు ) నేల, నీరు, గాలిని కలుషితం చేయడం ద్వారా పర్యావరణాన్ని ఘననీయంగా ప్రభావితం చేస్తాయని గుర్తు చేశారు. అదేవిధంగా వాతావరణంలో మార్పులకు



దోహదం చేస్తాయని అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ 2047 స్వర్ణ ఆంధ్ర సాధనకు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టీ. ఎన్ మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. వెంకట రాముడు,ఎం. పరమేష్, అధ్యాపకులు డాక్టర్ అయ్యన్న, డాక్టర్ జె. కృష్ణవేణి, డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ రమేష్, సీతారాం గుప్తా, రామాంజనేయులు, సుజాత, డాక్టర్ ఆర్ రాజశేఖర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకీ సేవ

మొదటి పేజీ తరువాయి

సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

మొదటి పేజీ తరువాయి



వైద్య పరీక్షలు, సేవలు అందించేందుకు కృషి చేస్తోందని. పలువురు ఆసుపత్రిలోని విద్యుత్ సమస్యల గురించి తెలియజేయగా వెంటనే తగు చర్యలు చేపట్టి పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించడం జరిగింది ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు,కూటమి నాయకులు,పంచాయితీ కార్మికులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నష్టపోయిన మిర్చి పంట

### రైతులను ఆదుకోండి - సిపిఎం, కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం భారీగా వచ్చిన గాలి, వాన దాటికి రైతులు కష్టపడి పండించిన మిర్చి పంట పూర్తిగా తడిసిపోయాయని మిర్చి పంట మొత్తం పనికిరాకుండా అయిపోయిందని, రైతులు పెట్టుబడి కోసం లక్షల్లో అప్పులు తెచ్చి పంట పండించిన ప్రయోజనం లేకుండా పోయిందని కావున నష్టపోయిన మిర్చి పంట రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకుని నష్టపరిహారం ఇవ్వాలని, ఈదురు గాలులు బలంగా రావడంతో రేకులు షెడ్లు, విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోయాయని నష్టపోయిన వారిని గుర్తించి నష్టపరిహారం ఇవ్వాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేష్, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తడిసిపోయిన మిర్చి పంటను, గాలికి కొట్టుకుపోయిన రేకుల షెడ్లును రైతులయిన మేకల చెన్నకేశవులు, మహమ్మద్, బోయ వెంకటేష్, వరలక్ష్మి, పర్వతప్ప, హంపయ్య, భీమేష్ లతో పాటు పరిశీలించారు.

## జింకల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తాం

### : మండల వ్యవసాయాధికారి పెన్నయ్య



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్ద కొట్టాలపల్లి గ్రామంలోని రైతులు శనివారం వ్యవసాయాధికారులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జింకల వల్ల తమ పంటలకు తీవ్రనష్టం కలుగుతుందని వాపోయారు. శాశ్వత పరిష్కారంగా అటవీశాఖ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జింకల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి వెంటనే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయాధికారి పెన్నయ్య మాట్లాడుతూ.. సమస్య పరిష్కారానికి అటవీశాఖ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరుగుతుందని, వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతి రైతు తన పంటను ఈ పంటలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జింకల వల్ల పంట నష్టం జరిగినప్పుడు రెవెన్యూ, అటవీ, వ్యవసాయ శాఖల ద్వారా సమీక్షించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తద్వారా రైతులకు నష్టపరిహారం అందించేలా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర, ఎంపిఈఓ శివలత, విఆర్ఏ రామాంజనేయులు, గ్రామ రైతులు రంగనాయకులు, రవి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామం నందు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషణ పక్వాడా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా పీర్ సపోర్ట్ గ్రూప్ కార్యక్రమాలు – పోషక ఆహార లోపం ఉన్న పిల్లల సంరక్షకుల లో భావోద్వేగ మద్దతు ను అందించడానికి విజయవంతమైన పోషకాహార పద్ధతులను పంచుకోవడానికి మరియు సీఎంఏఎం ను ప్రోత్సహించడానికి తల్లి నుండి తల్లికి మద్దతు సమూహాలతో కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమాలలో భాగంగా స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. పనికిరాని విద్యుత్ పరికరాల వస్తువులు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, అలాగే నీళ్ళు నిలువ లేకుండా చూడాలి, వేస్ట్ మెటీరియల్ ను రీసైక్లింగ్ ఉపయోగించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అలాగే గ్రామ విజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, ఏసీడీ పీవో ఎల్లమ్మ, సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు మరియు గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ డే..

అనంతపురం విద్య మేజర్ న్యూస్

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ఎన్టీఆర్ ఆడిటోరియంలో కాలేజ్ డే, స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓ ఎస్ డి ఆచార్య దేవన్న హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి మాట్లాడుతూ.. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వస్తుందరా, వివిధ విభాగాల హెచ్ ఓ డీ లు, స్పోర్ట్స్ సెక్రటరీ జోజి రెడ్డి, సీనియర్ ఆచార్యులు బోధన బోధ నేతల సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నాడు మాటిచ్చారు...నేడు మాట నిలబెట్టుకున్న

### ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నాడు మాట ఇచ్చి దేవాలయ నిర్మాణానికి మాట నిలబెట్టుకున్న రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు. గత సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దేవాలయ నిర్మాణానికి మండలంలోని సోమలాపురం గ్రామంలో అంబేద్కర్ కాలనీలో కేరమ్మ దేవాలయ నిర్మాణానికి ప్రతిపక్షంలో మాట ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దేవాలయ నిర్మాణానికి తన వంతు సాయ సహకారంగా రూ. 50,000 గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు నగదును అందించారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అంగడి రాజశేఖర్, భీం లింగా, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అనంతలో అరుణాచలేశ్వరుని కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన నండూరి శ్రీనివాస్ దంపతులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులను ముఖ్యంగా యౌట్యూబ్ మరియు సోషల్ మీడియా ద్వార ప్రతి నిత్యం అరుణాచలేస్వరుని గురించి అనేక ఆధ్యాత్మిక విషయాలను తెలియచేస్తూ ఎన్నో ఆధ్యాత్మిక, దైవిక అంశాలపై సందేహాలు తీరుస్తూ భగవంతుని సేవలోనే తరిస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ నండూరి శ్రీనివాస్, నండూరి సుశీల దంపతులు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనంతలో అరుణాచలేస్వరునికి మహారుద్రాభిషేకం, కళ్యాణం, వివిధ కార్యక్రమాలకు సంబందించిన పోస్టర్ ను తిరుపతికి సమీపం లో రాయలచెరువు లో ఉన్న శక్తి పీటం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 యుగాలలో ఉన్నటువంటి అరుణాచలేస్వరుని ఆది, అంతం ను కనుగొనుట బ్రహ్మ, విష్ణువులకే సాధ్యం కాలేదని అటువంటి అరుణాచలేస్వరుని ఉత్సవ మూర్తులను అనంతపురం కు తీసుకొని వచ్చి అరుణాచల దేవాలయ అర్చకులచే గో పూజ, గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి పూజ, మహా రుద్రాభిషేకం, కల్యాణోత్సవం, జ్యోతి పూజ, మొదలగు కార్యక్రమాలను నిర్వహించి, అనంత వాసులకు చక్కని దర్శనాన్ని కల్పిస్తున్న సాయి ట్రస్ట్ ఆయన అభినందించి కార్యక్రమం దిగ్విజయం కావాలని ఆశీర్వదించారు.



సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థుతులలో అరుణాచలం కి పోవడం ఎంతో వ్యేయ ప్రయాసలతో కూడుకున్నదని, అక్కడికి వెళ్ళలేని వారికి అనంతపురం జి.ఆర్. ఫంక్షన్ హాల్,1వ గెట్, 3వ రోడ్డు లో ఉదయం 7గ.ల నుండి రాత్రి 9 గం.ల వరకు నిర్వహిస్తున్నామని పెళ్ళికాని వారికి శీఘ్రంగా వివాహం జరుగుటకు, సంతానం కొరకు, అప మృత్యు దోష నివారణకు, పాప నివృత్తి కొరకు,ఆర్థిక ఇబ్బందులు తొలగుట కొరకు, విద్య వ్యాపారాల లో వృద్ది కొరకు నిర్వహించాదలచమని ఆసక్తి కలగిన దంపతులు డా. విజయసాయి కుమార్, ప్రెసిడెంట్, సాయి ట్రస్ట్, అనంతపూర్, %జూప్త్రశీఅవ అశీ%: 87123 45520, 9666756921 కు సంప్రదించవలసిందిగా కోరుచున్నాము.దఇదే క్రమంలో అనంతపురకు విచ్చేసిన భారీ పరిశ్రమల శాఖ మాత్యులు, అనంతపురం జిల్లా ఇంచార్జ్ మంత్రి టి.జి భరత్ కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగినది.

## స్వచ్ఛభారత్ లో భాగంగా "పోషణ పక్వాడ-స్వచ్ఛ భారత్"



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం లో 32 అంగన్వాడి సెంటర్స్ లో సిడిపిఓ భారతీ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ మరియు స్వచ్ఛ భారత్ కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలంక కాలనీ అంగన్వాడి సెంటర్లో టాయిలెట్స్ మరియు వాటర్ ట్యాంకులు ఫోలిక్ యాసిడ్ లాంటివి వేసి క్లీన్ చేయించడం, ప్రతి అంగన్వాడి సెంటర్లో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసి చెత్త బండికి వెయ్యాలని, ప్రతి అంగన్వాడి సెంటర్ లో హ్యాండ్ వాష్ చేసుకోవడానికి సబ్బు మరియు పొడి బట్ట ఉండేలా చూడాలన్నారు. చిన్నపిల్లలకు డైపర్స్ ప్యాడ్స్ పేపర్‌లో చుట్టి పడేలా అవగాహన కల్పించామన్నారు. గర్భవతి, బాలింతలకు పరిశుభ్రతను గూర్చి తెలియజేశామన్నారు. అన్ని అంగన్వాడి సెంటర్స్ లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయమని అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రేష్మ, పెద్దక్క, ఆయా దనలక్ష్మి, గర్భవతి, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్లో వాటర్ బెల్

### నీరు ఆరోగ్యప్రదాయని..

### ప్రముఖ మానసిక వైద్య నిపుణులు గరుగు బాలాజీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సనప జడ్పీ హైస్కూల్లో వాటర్ బెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు గరుగు బాలాజీ, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, ప్రధానోపాధ్యాయులు అనురాధ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నీరు ఆరోగ్యప్రదాయని.. క్రమం తప్పకుండా నీరు తీసుకోవాలని ముఖ్య అతిథులు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఏడ్ మాకేనా కార్యక్రమంలో భాగంగా



కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని సుంకర నవిని పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ ని ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో జి ప్రసిల్లా, ఉపాధ్యాయులు రమణ రెడ్డి, లలిత చంద్రకళ రామ్మోహన్ మదన్మోహన్ నాగరాజు హరిత కవిత మురళి రాజేశ్వరి, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్లు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి నివాళులు - పీడీఎస్యూ మల్లెల ప్రసాద్




కనేకల్లు, మేజర్ న్యూస్ : మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పిలుపునిచ్చారు. కణేకల్ క్రాసింగ్ లో ఉన్నటువంటి డా బిఆర్ అంబేద్కర్ గురుకులం (బాలుర) లో కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచి అని అన్నారు. , జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తకే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చి నేడు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్ అధ్యక్షులు మహీంద్రా, కార్యదర్శి ఆనంద్ రాజు, నాయకులు కృష్ణ, సురేష్, వినయ్ నాయుడు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నరసాపురం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా పంచాయతి కార్యదర్శి వర్ల శంకర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం (తగ్గించడం) ప్లాస్టిక్ వల్ల అనర్థాలు గురించి, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే కలిగే ప్రయోజనాలు గురించి, మొక్కలు పెంపకం వల్ల లాభాలు, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయటం గురించి చెత్త నుండి సంపద కేంద్రాల గురించి వీటిపై వివరంగా కార్యక్రమంలో ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని గాంధీ సర్కిల్లో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో స్వచ ఆంధ్ర, స్వచ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. అధికారులతో కలిసి వ్యర్థ పదార్థాలపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పట్టణంలోని బొజ్జయ్య కళ్యాణ మండపంలో వివాహాన్ని హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్దపప్పూరు మండల పరిధిలోని అశ్వర్థ నారాయణ స్వామి సన్నిధిలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాసవి క్లబ్ ఐ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు వాసవి క్లబ్ సంఘ సభ్యులు అందిస్తున్న సేవలను అభినందించారు.




# స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### రాయంపల్లి, వ్యాసాపురం గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని 2047 స్వర్ణాంధ్ర సాకారం కావడంలో ప్రతి ఒక్కరు తమ వంతు భాగస్వామ్యం కలిగి ఉండాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్, హనుమంతు రెడ్డి తెలిపారు. మండలంలోని రాయంపల్లి, వ్యాసాపురం గ్రామాల్లో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈసారి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పోగుచేసి ఈ కేంద్రాల్లో ఇవ్వడం ద్వారా కొంత నగదును పోగు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఈ - వ్యర్థాలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పంచాయతీలోని పలు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఓబుల్ రెడ్డి, రుద్ర గౌడ్, సత్తన్న, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎడ్విన్, వెల్ఫేర్ అసిస్టెంట్ విశ్వనాథ్, డిజిటల్ అసిస్టెంట్ సాగర్, గ్రామ పట్టు సంవర్తక సహాయకురాలు మీనాక్షి, ఉపాధ్యాయులు తలారి గోపాల్, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరైన అవగాహనతో అగ్ని ప్రమాదాలను అరికడదాం

### కొనకొండ్లలో అగ్నిమాపక వారోత్సవాల పై అవగాహన



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** సరైన అవగాహనతో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను అరికట్టే అవకాశం ఉందని జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపక అధికారి ఎన్. అశ్వర్థ తెలిపారు. శనివారం కొనకొండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బందికి అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి అశ్వర్థ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లు డెలివరీ సమయంలో, పెట్రోల్ బంకుల్లో వాహనాలకు ఇంధనం వేసేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సిబ్బందికి అగ్ని ప్రమాదాల ఆవశ్యకతను వివరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శన పూర్వకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ద

## బెలుగుప్ప గ్రామంలో ఘనంగా రన్ ఫర్ జీసస్




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలములో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని బెలుగుప్ప మండల పాస్టర్స్ శనివారము ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు, విశ్వాకులు వీధులగుండా తిరుగుతూ యేసు క్రీస్తు మానవాలి రక్షణ కొరకు చేసిన త్యాగమును ప్రకటించారు అలాగే బెలుగుప్ప మండలములో వున్న వారందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో వుండాలని ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ సంతోష్, పాస్టర్స్ రాజు, జాన్ పాల్, జక్కయ్య, ప్రేమ్ కుమార్ దావీదు, ఆనంద్, ఓబధ్య, ఇస్సాకు స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

### గుత్తిలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

### మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తాం

**గుత్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజాపాలనతో పాటు రైతు ప్రభుత్వం కొనసాగుతుందని రైతుల సంక్షేమం అభివృద్ధే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం సాగుతోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఏడిఏ వేంకట రాముడు అధ్యక్షతన పట్టణంలోని మార్కెట్ యార్డు నందు గుత్తి పామిడి మండలంలోని రైతులకు సబ్సిడీ పై మంజూరైన పనిముట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు ఈశ్వర్ అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం అర్ధిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.



అన్నదాత పథకం క్రింద కేంద్ర ప్రభుత్వంతో కలపి రూ.20వేలు అందించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వచ్చే జూన్ నెలలో కుటుంబంలో చదువుతున్న ప్రతి ఒక్కరికి అమ్మకు వందనం పథకం క్రింద నగదును జమ చేస్తారని అన్నారు. గుత్తిలో తాగునీటి సమస్య పరిష్కరించాలని రెండు రోజుల క్రితం అనంతపురం మంత్రి కలెక్టర్ దృష్టికి తీసుకరాగా నీటి సమస్య పరిష్కారం కోసం రూ.1కోటి 92లక్షలు రూపాయల నిదులను మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా గుత్తి, పామిడి మండల ల్లో నీటి తేచ్చేందుకు 2014 సం అప్పటి మన టిడిపి ప్రభుత్వంలో రూ.173 కోట్లు మంజూరు కాగా అప్పట్లో రూ కొంతమేర నిధులతో పనులు చేయించింది. కాగా గత వైకాపా ప్రభుత్వంలో నిధులను నీరుగారిస్తే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పరిపాలనలో తిరిగి రూ 220 కోట్లు నిదులతో టెండర్లు, ప్రుటనలు తెలిపిందన్నారు. వీటితో పాటు గుత్తి చేరువు కు నీరు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. మార్కెట్ యార్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి రైతుల అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి, పామిడి వ్యవసాయ ఆధికారులు టిడిపి పట్టణ అద్యుక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్థివలి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, మాజీ సర్పంచ్ నాగేంద్ర, నాయకులు ప్రతాప్ తో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోస "రాజ్ "!!

▸▸ మొదటి పేజీ తరువాయి


సూర్య
10 Apr 2025 - Page 1
నిరుపేదలే టార్గెట్గా.. మెహరాజ్ మోసాలు !

ఈ భూకేటుగాడు విరివిగా వాడేస్తున్నాడని వినికిడి. తాను ఏ తప్పు చేసినా ఎవరు ఏమి చేయలేరనే అహంతో విర్రవీగుతున్నాడని తెలిసింది. అయితే బాధితులకు అండగా "నేటి దినపత్రిక సూర్య" నిలవడంతో ఈ మెహారాజ్ మోసరాజుగా మారిన మోసాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తూనే ఉన్నాయి... ఏప్రిల్ 10-2025న "నిరుపేదలే టార్గెట్ గా మెహరాజ్ మోసాలు" అంటూ ఒక కథనాన్ని ప్రచురించాము. ఈ కథనంలో పక్కా ఆధారాలతో లేని స్థలాన్ని ఉన్నట్లుగా ఓ నిరుపేద మైనారిటీకి మెహరాజ్ చేసిన మోసాన్ని వెలుగులోకి తెచ్చాము. ఇదే కాదు ఏప్రిల్ 17న "అవినీతి సామ్రాట్" అంటూ మరో కథనాన్ని కూడా ప్రచురించాము. ఈ కథనంలో ప్రభుత్వానికి ఏ విధంగా ఓ అధునాతన భవన నిర్మాణం పేరిట జరిగిన మోసాన్ని సైతం వివరించాము. ఇవన్నీ మరువకముందే అసలు సిసలైన మెహరాజ్ మోసం మరొకటి వెలుగులోకి వచ్చింది.

### రక్త బంధాన్ని వదలని భూ" కేటుగాడు

అనంత నగరంలో ప్రముఖునిగా చలామణి అవుతున్న ఈ మెహరాజ్.. కాదు కాదు మోసరాజ్ సొంతం రక్త బంధువులైన సొంత తమ్ముడికి ఎల్లనూరు షేక్ జాఫర్ మొహిద్దీన్ కు ఆస్తిలో భాగం ఇవ్వకుండా ఇంటి నుండి తరిమేశాడు. అదేవిధంగా చిన్నల్లుడు బషీర్ అహ్మద్ కుటుంబంలో అలజడి లేపి భార్యాభర్తల మధ్య చిచ్చుపెట్టి, వారికి సంబంధించిన డబ్బు బంగారు ఎత్తుకెళ్లాడన్న ఆరోపణ ఉంది. అదేవిధంగా పెద్దల్లుడు వలీ భాష కు ఆస్తిలోనూ అన్యాయం



మోసం చేశారని ఆవేదన చెందుతున్న రక్త బంధువులు

చేయడమే కాకుండా కమలానగర్లోని ఆ టీవీ షోరూమ్ ను జివిఎస్ పేరుతో తన పేరు మీద మార్చుకొని చేసిన మోసం వర్ణనాతీతం. ఇదంతా ఒక ఎత్తు అయితే సర్వేనెంబర్ 195/2 లోని అత్యంత విలువైన ఓ నాలుగు సెంట్ల స్థలాన్ని భాగస్తులైన రక్త బంధువులకు తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ డాక్యుమెంట్ కాపీని కూడా ఈ కథనంలో పొందు పరుస్తున్నాం.

### ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే...

అనంతనగరంలోని శ్రీనివాస నగర్ డోర్ నెంబర్ 13 - 2 -692లోని నాలుగు సెంట్ల స్థలాన్ని రేష్మ బేగం వైఫ్ ఆఫ్ ఎస్. వలి భాష, ఎన్. బషీర్ అహ్మద్ సంతకాలు సైతం ఫోర్జరీ చేసి వారిపైనే తిరగబడటమే కాకుండా భయభ్రాంతులకు గురి చేశాడని తెలిసింది. ఇలా మెహరాజ్ గా మోస రాజుగా మారిన ఒక్కొక్క వక్ర పనులు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఓ బాధితులు జిల్లా ఎస్పీని ఆశ్రయించాడని తెలిసింది, మరికొందరు బాధితులు కూడా ఈయన చేస్తున్న మోసాలు దౌర్జన్యాలపై జిల్లా ఎస్పీని కలిసి తమకు ఎలాగైనా న్యాయం చేయండి అని కోరుతున్నారనీ తెలిసింది.

# ఈ- వేస్ట్ వల్ల చాలా ప్రమాదం

### స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** హానీ కారకా లు ఉండే ఈ వేస్ట్ వల్ల చాలా ప్రమాదం పొంచి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం రాయదుర్గం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మెన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు ఉదయాన్నే పట్టణంలో ప్రజలకు అవగాహన కలిగించే దుకు మున్సిపల్ చేర్ పర్సన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేరుచేసి మున్సిపల్ చెత్తబుట్టల్లో వేయాలని కోరారు. ముఖ్యంగా క్యాన్సర్ కారకాలు ఉండే హానికరమైన చెత్తను ఇళ్లల్లో ఉంచుకోకూడదన్నారు. తడిచెత్త, పొడిచెత్తలతో పాటు ఇపుడు ప్రమాదకరచెత్తను కూడా వేరువేరుగా చేయాలన్నారు. దీని కోసం ఈ – వేస్ట్ నిర్వహణ ప్రక్రియను ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్థాల నుంచి సంపదను సృష్టించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అమెరికా లాంటి దేశాల్లో వ్యర్థాల నుంచి పెట్రోలు ఉత్పత్తి చేస్తున్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్రెడ్డి, పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ పొరాళు పురుషోత్తం, కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులు , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగుల కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో వికలాంగుల మండల సమైక్య కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని వికలాంగుల మండల అధ్యక్షుడు తరిమెల చాకలి నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ తహశీల్దార్ తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, ఉల్లికల్లు బాలిరెడ్డి, సుబ్బమ్మ, కుళ్ళాయమ్మ, మట్లగొంది మల్లయ్య, వికలాంగులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన



పెనుకొండ మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ, వాటిని పారబోయు విధానంపై ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ను నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాల ను ఏ విధంగా డిస్పోస్ చేయాలో వివరించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలైన బ్యాటరీలు, పాత సెల్ ఫోనులు, పాత టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఎలక్ట్రానిక్ వైర్లు మొదలైన వాటిని శాస్త్రీయ పద్ధతిలో మాత్రమే డిస్పోస్ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలపై అవగాహన కలిగి తమ తమ గ్రామాలలో కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తద్వారా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరిచే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు డా. ప్రతాప్, కాంతారావు ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డా. యశోద రాణి తెలుగు అధ్యాపకులు రామన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ నమోదు తప్పనిసరి అని లేనిచో రేషన్ కార్డు లోఈకేవైసీ చేయించుకొని కార్డుదారులకు సంభందించి యూనిట్స్ తొలగించపడతాయని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు.ఈ కేవైసీ ఈ నెల 30 వ తేది లోపు పెండింగ్ లో వున్న అందరు చేపించుకోవాలని, లేనిచో ఆ యూనిట్ తొలగించపడతాయని, వచ్చే నెల నుంచి కొత్త రేషన్ స్మార్ట్ కార్డు లో ఆ యూనిట్స్ తొలగించపడతాయని, అంతే కాక ఇతర ఏ ప్రభుత్వ పధకాలు వర్తించవన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 16,89,531 రేషనకార్డుదారులకు గను ఇప్పటివరకు 5,48,523మంది ఈ కేవైసీ చేయిచుకున్నారు. 1,11,673 లబ్ధిదారులు తప్పనిసరిగా మీగ్రామ,వార్డు సచివాలయాల మొబైల్ యాప్,రేషన్ షాపులోని ఈ-పోస్ పరికరాల ద్వారా ఈ కేవైసీ ని అప్డేట్ చేయించుకోవాలన్నారు., 5 సంవత్సరాల లోపు పిల్లలు, 80 సం పైబడినవారు మినహా మిగిలిన లబ్దిదారులందరి ఈకేవైసి పూర్తి చేయించుకోవాలని, పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీచేసే వాటిలో పారదర్శకత కోసం జాతీయసమాచా రసంస్థ ఆద్వర్యంలో సాఫ్ట్వేర్ సమికరిస్తున్నారన్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డు దారులకు ఈ కేవైసీ లేకున్న సరకులు ఇచ్చేవారనీ,ఇకపై అలా కుదరదని పెండింగ్ యూనిట్స్ వారంతా వెంటనే చేయించుకోవాలన్నారు.

## వేగంగా సీసీ రోడ్డు పనులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనేక ఏళ్లుగా సీసీ రోడ్లుకు నోచుకోని అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ సదాశివన్ కాలనీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతోనే సీసీ రోడ్లు మంజూరు చేసి వేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని టిడిపి నాయకులు వెంకటనారాయణ పేర్కొన్నారు. పూర్తయిన సి.సి రోడ్డు పనులు టిడిపి నాయకులు శనివారం పరిశీలించి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయితీరాజ్ ద్వారా రూ.25 లక్షల వ్యయంతో సదాశివన్ కాలనీలో సి.సి రోడ్డు నాణ్యతతో చేపట్టినట్లు తెలిపారు.ప్రస్తుతం రోడ్డును క్యూరింగ్‌లో ఉంచామని, త్వరలోనే వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కాలనీలో మరికొన్ని చొట్ల సి.సి రోడ్లు వేయాల్సి వుందని, వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, నారాయణ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలి

### – స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ :మన ఆరోగ్యం మన జీవితమని.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకు పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3న ప్రారంభించిన స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ -వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ పరిసరాలు శుభ్రత పాటిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని, అందుకోసమే ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అధికారులు స్వచ్ఛత ప్రాముఖ్యత పై పట్టణ వాసులకు వివరించాలని సూచించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి కార్యక్రమం పై నినాదాలు చేశారు. అనంతరం పురవీధుల కుంట పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఆర్డీవో వి వి ఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తాసిల్దార్ మురళీ కృష్ణ, ఎంపీడీవో పోలప్ప, ఎంఈఓ లు చెన్న కృష్ణ, ఓబులరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భాను ప్రకాష్, నాయకులు విద్యార్థులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోవాలి

### – బీసీ వసతి గృహంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్‌లో డిస్కవర్ అనిల్‌కుమర్, బీసీ వెల్ఫేర్ డి.డి కుష్బు కొఠారి

### – విద్యార్థినులకు పిచ్చుక గూళ్లు, బ్యాంబు శానిటరీ ప్యాడ్స్, బట్ట సంచుల పంపిణి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి విద్యార్థినిలు బాధ్యతగా తీసుకుని పాటించాలని గ్రీన్ ఆర్మీ నిర్వాహకులు, డిస్కవర్ అనిల్‌కుమర్, బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి సూచించారు. శనివారం నగరంలోని గిల్డ్ ఆఫ్ సర్వీసు పక్కన ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థిని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో అనిల్ కుమర్‌రెడ్డి వంద పిచ్చుక గూళ్లను విద్యార్థులతో ఏర్పాటు చేయించారు. అనంతరం విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్, బట్ట తో చేసిన సంచులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. పిచ్చికలు, చిన్న చిన్న పక్షులు అంతరించి పోతున్నాయని, వాటిని కాపడాలనే ఉద్దేశంతో ఇంత వరకు 1.70 లక్షల పిచ్చుక గూళ్లను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీ వెల్ఫేర్ డి.డి కుష్బు కొఠారి మాట్లాడుతూ విద్యార్థినిలకు ఉచితంగా పిచ్చుక గూళ్లు,శానిటరి న్యాప్కిన్స్, బట్ట సంచులు అందచేసిన డిస్కవర్ అనిల్‌కుమర్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి, బీసీ వార్డెన్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, అనంతపురము జిల్లా అధ్యక్షులు మారుతీప్రసాద్, వార్డెన్ మాధవిలత పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ దివస్

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయ తీల లోను శనివారం స్వచ్ఛ ఆంధ్ర .. స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంతంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఎంపీడీవో మునెప్ప, ఎంఈఓ జిలాన్ భాషలు ఆధ్వ ర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామనాథరెడ్డి కార్యాలయ ఆవర ణంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఆవరణలో ఉన్న చెత్తాచెదారన్ని తొలగించారు. కార్యాలయంలో కూడా నెలకొన్న అపరశుభ్రతను తొలగించారు. స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ పై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్ ముఖ్య ఉద్దేశం పరిసరాల పరిశుభ్రత పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ప్రతి ఒక్క రూ, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఎంత దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎక్కడపడి తే అక్కడ మురుగు నీరు, చెత్తాచెదారం నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని దీంతో గ్రామాలలో రోగాలు దరిచేరవని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకొని స్వచ్ఛ్ ఆంధ్ర లక్ష్యంగా ముందుకు పోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ ఆదినారాయణ, నాగ రాజు, సచివాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కార్మికులు, విద్యార్థులు విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమని ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. మూడో శనివారం సందర్భంగా, బుక్కపట్నం పంచాయతీ పరిధిలో ఇ-వ్యర్థాలపై జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి ర్యాలీ ద్వారా విద్యార్థుల నుండి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు పంచాయతీ కార్యదర్శి సయ్యద్ ఆలీ ఈఓఆర్డి అశోక్ కుమార్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచిన నాడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండగలరని ఎంపీడీవో బారేన్ సాహెబ్ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా శనివారం మండలంలోని క్రిష్టిపాడు పెద్దవడుగూరు చిన్నవడుగూరు పంచాయతీలో మండల స్థాయి అధికారులతో పాటు గ్రామ సచివాల య అధికారులు పంచాయతీ పాలకులు స్వచ్ఛభారత్ లో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ప్రతి శనివారం ఇలా పరిసరాలను ప్రతి ఒక్క పంచాయతీలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సూచించారు. అనంతరం ఆయా పంచాయతీ లో తడి పొడి చెత్త తో పాటు పలు వస్తువులను సేకరించారు.కార్యక్రమంలో ఈఓ ఆర్ డి నరసింహారెడ్డి పలు పంచాయతీల కార్యదర్శి అధికారులు పాల్గొన్నారు.

# తక్షణమే హంద్రీనీవా కాలువ గండిని పూడ్చండి



- మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నక్కలగుట్ట కుంట సమీపంలో తెగిన సుజల స్రవంతి హంద్రీనీవా కాలువను పరిశీలించి వెంటనే పూడ్చాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలుమార్లు అదే చోట తెగిపోవడంపై ఆరా తీశారు. భవిష్యత్తులో అలా జరగకుండా పూర్తి స్థాయిలో పకడ్బందీగా పనులను చేయిం చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, తెదేపా హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి చంద్ర, కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, వెంకటేష్, శ్రీరాములు, ఆకుల రమణ, డీలర్ రమేష్, శ్రీధర్, సంజీవరెడ్డి, క్రిష్టప్ప, సూరి, నారాయణ, జనసేన నాయకులు నాగరాజ్, డీలర్ బాలు, డీలర్ లక్ష్మీనారాయణ, అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## సవితమ్మకు సత్కారం

సోమందేపల్లి, మండల కేంద్రంలోని సుద్దకుంటపల్లి లో మంత్రి సవితమ్మను సన్మానించారు. తేదేపా యువ నేత మారుతి కుటుంబం, శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గోన్న మంత్రి సుద్దకుంటపల్లిలోని తేదేపా యువ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మారుతి ఇంటికి వెళ్ళారు. ఈ సందర్భంగా మారతి కుటుంబ సభ్యులు మంత్రికు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఓ మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మారుతి కుటుంబ సభ్యులను, మారుతి కుమార్తెను ఆప్యాయంగా పలకరించి పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా డివి ఆంజనేయులు, నేరుగంటి చంద్ర, కన్వీనర్ సిద్ద లింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డె సూరి, మహిళా అధ్యక్షురాలు సుజాత, అనసూయమ్మ, క్రిష్టప్ప, సూర్యనారాయణ, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, వెంకటేశులు, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, సంజీవరెడ్డి, భువన కీర్తి, శ్రీరాములు, డీలర్ రమేష్, డీలర్ బాలు, జనసేన జెవి వల్ల, జనసేన యువ నాయకులు నాగరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్తా చెదారం వేయవద్దు

**-మనమిత్ర వాట్సాప్ గ్రూప్ సేవలను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర - 2047 సంకల్పంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా స్వచ్ఛంద్రా - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ పేర్కొన్నారు. శనివారం జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా గోరంట్ల పట్టణంలో చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. పంచాయితీల్లో ఇంటింటికీ వెళ్లి సేకరించిన చెత్త ను తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్ట్ వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శక్తి యాప్, మన మిత్ర యాప్ లో ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో విస్తృతంగా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, ఆర్డీవో సువర్ణ, తహసిల్దార్ మారుతి, గ్రామ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, మండల విద్యాధికారి గోపాల్, అంగన్వాడీ, రెవెన్యూ, పంచాయితీ, సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి గీత వాణికి ఘనంగా వీడ్కోలు

**-బార్ అసోసియేషన్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కోర్టులోని సీనియర్ సివిల్ జడ్జి గీతా వాణి కు బదిలీ అయిన సందర్భంగా వారికి బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కమిటీ వారు, ఇతర న్యాయవాదులు మాట్లాడుతూ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కు బదిలీ తప్పనిసరిగా ఉంటుందని, ఆ బదిలీ సందర్భంగా గతంలో చేసిన సేవలు గుర్తిండి పోతాయని తెలిపారు. గీతావాణి బదిలీ ఒకరకంగా ఇబ్బందికరంగా ఉన్నా కూడా, తప్పని పరిస్థితుల్లో ఈ బదిలీలు ఉంటాయని తెలిపారు. అనంతరం మహిళా న్యాయవాదులు గీత వాణి ను ఘనంగా సత్కరించారు. సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి మాట్లాడుతూ తనవంతుగా ధర్మవరం కోర్టులో విధులు నిర్వర్తించడం జరిగిందని, నాకు అన్ని రకాలుగా న్యాయవాదులు, సిబ్బంది సహాయ సహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపూల్ జూనియర్ సివిల్ జడ్జ రమ్య సాయి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కరీం, జనరల్ సెక్రెటరీ డిఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు నూర్ మొహమ్మద్, సహకార దర్శి బాలసుందరి, కోశాధికారి అబ్దుల్లా, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**- అగ్నిమాపక అధికారి యు రాజు**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అగ్నిమాపక ప్రమాదాలు వాటి నివారణ పై పట్టణంలోని స్పందన హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అగ్నిమాపక అధికారి యు. రాజు తెలిపారు. ఈ సందర్భంగా 6వ రోజు అగ్నిమాపక అధికారి రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని స్పందన హాస్పిటల్ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డెమో ద్వారా చూపించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్యాస్ ఉపయోగములు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి, ప్రమాద నివారణ గూర్చి తెలియజేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే పట్టణ అగ్నిమాపక కేంద్రానికి గాని, 101కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో గ్రంథాలయ పాఠకులు మరియు ప్రజలతో కలసి స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ పరిసరాలను మరియు బుక్స్ ను రాక్స్ ను శుభ్రపరచడం జరిగింది. చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు నరసింహులు, నారాయణస్వామి, ఆంజనేయులు, మాదన్న,రామలక్ష్మమ్మ,ముత్యాలమ్మ, సిబ్బంది నాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**-పాల్గొన్న ఆర్డీవో మహేశ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఓటరు జాబితాలో చేరికలు, మార్పులు, తొలగింపులు, ఇతర సమస్యలపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శనివారం ఆర్డీఓ మహేశ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎవరైనా ఓటరు జాబితాలో ఓటర్లకు సంబందించిన చేరికలు, మార్పులు, తొలగింపులు, వేరే బూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేయాలన్న విషయాలను ఆర్డీఓ చర్చిం చారు. ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టామని ఆర్డీఓ అన్నారు. ఈ సమావేశంలో వీఆర్వోలు, ఎన్నికల డిప్యూటి తహసీల్దార్, ఎన్నికల సీనియర్ సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉంటాయి.

## స్వచ్ఛ ఆంధ్ర కోసం కృషి చేద్దాం.

**-ప్రతిజ్ఞచేస్తున్న ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** స్వచ్ఛఆంధ్ర- స్వర్ణ ఆంధ్రాను ప్రతి ఒక్కరు అమలుచేస్తే ధర్మవరం పట్టణ ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని ఆర్డీఓ మహేశ్ మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛఆంధ్ర- స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ పనికిరాని సామాగ్రిని ప్రత్యేకంగా సేకరించి, డంపు యార్డ్లో ప్రత్యేకమైన గదిలో ఉంచడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల వాతావరణ కాలుష్యమవుతుందన్నారు. భవిష్యత్తులో ఇది ప్రమాదమయ్యే అవకాశం ఉందన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా ధర్మవరాన్ని ఒక సుందరంగా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్సన్, కేశవ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బందిపాల్గొన్నారు.

## సక్రమంగా బియ్యం పంపిణీ చేయకుంటే కఠిన చర్యలు

**-తహసీల్దార్ మారుతి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందజేస్తున్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ మారుతీ అన్నారు. స్థానిక మండల్ ప్రజాపరిషత్ కార్యాలయములో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ మనోహర్ తో కలసి చౌక దాన్యపు డిపో దారులతో అయన సమీక్షా సమావేశం నిర్వహించరు. ఈ సమావేశంలో డీలర్స్ యొక్క సమస్య ను తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల రేషన్ డీలర్స్ పై అనేక ఆరోపణలు వస్తున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని మండలంలో గల అందరు డీలర్స్ ప్రతి కార్డుదారులకు కచ్చితమైన తూకాలతో రేషన్ పంపిణీ చెయ్యాలని, అలా చెయ్యని యెడల సదరు డీలర్స్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ చౌదరి, కనరెడ్డి, సురేష్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పూడికతీత పరిశీలన



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రధాన రహదారి పక్కన జెసిబితో డ్రైనేజ్ కూడికతీతను పంచాయతీ డిఎల్పిఓ పంచాయతీ సెక్రెటరీ తెదేపా హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి చంద్ర ఆనంద్ తదితరులు పరిశీలించారు. గ్రామంలో ఎక్కడెక్కడ డ్రైనేజీలు బ్లాక్ అయ్యాయో అక్కడంతా వెంటనే పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. ఇక్కడ కూడా డ్రైనేజీలు పరిశుభ్రతగా ఉంచాలని ప్రజలకు వీటి దుర్వాసన వల్ల రోగాల బారిన పడకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ అధికారులతో చర్చించారు. గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు ఉన్నారు.

# 22 న హిందూపురంలో మెగా జాబ్ మేళా..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 20న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ పేర్కొన్నారు. జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, డిఆర్డిఏ పిడి నరసయ్య తో కలిసి పోస్టర్లను ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ జాబ్ మేళాలో సుమారు బహుళ జాతీయ 20 కంపెనీలు పాల్గొంటా యన్నారు. పట్టణంలోని శ్రీ బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు జరిగే మెగా జాబ్ మేళా లో బహుళ జాతీయ 20 కంపెనీలు పాల్గొనుచున్నాయని, వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు, 9976706976,9966682246 ఫోన్ నంబర్స్‌కు సంప్రదించాలని తెలియజేశారు.

# 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'పై విద్యార్థుల ర్యాలీ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని అధికారులు శనివారం మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వ హించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘాల మహిళలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అంజనప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇకపై ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్‌గా జరుపుకో వాలన్నారు. గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దామని తెలిపారు. స్వచ్ఛ ఆంద్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా 14 పంచాయతీలలో అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు , ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ భూములు కౌలుకు వేలం



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని వంకరాజుకాలువ గ్రామంలో ఆంజనేయ స్వామి, చెన్నకేశవస్వామి, బైరవస్వామి దేవాలయాలకు చెందిన భూములను గుత్తి ఈఓ నాగేంద్రుడు వారి ఆధ్వర్యంలో కౌలుకు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 45.06 ఎకరాల భూమిని 1,26,200లకు వేలం నిర్వహించారు. గత ఏడాది రూ. 50,100లకు వేలం పాడగా ఈ ఏడాది రూ.76,100లు అదనంగా పెరి గినట్లు పామిడి ఆలయాల కార్యనిర్వహణాధికారి క్రిష్ణయ్య, తెలిపారు. ఈ కార్యక్ర మంలో వంకరాజుకాలువ గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పరిశుభ్రత అందరి బాధ్యత : ఎంపీడీఓ



పామిడి, మేజర్ న్యూస్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను అధికారులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, ప్రజలు బీసీసీ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వ హించారు. ఎంపీడీఓ కార్యాలయంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమల ఈఓ గోపాల్, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం చింతవనం 1 అంగన్వాడి కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ సునాలిని మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు ముందుగా మన ఇంటిని మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మన వీధి మన గ్రామం స్వచ్ఛ గ్రామంగా విలసిల్లుతుందని తద్వారా మన జిల్లా మన రాష్ట్రం కూడా స్వర్ణ ఆంధ్రగా రూపుదిద్దుకుంటుందని తెలియజేశారు.ప్రతి ఒక్కరు తన వంతు కృషిగా మన ఇంటిని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెట్లను నాటి వాటిని పెంచి పచ్చదనాన్ని పెంచాలని అన్నారు.అనంతరం స్వర్ణాంధ్ర కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునాలిని, మధుమాలిని, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు : ఎమ్మెల్యే



**తనకల్లు, మేజర్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తు కు విద్యతో పాటు వారి ఎదుగుదలకు మార్గదర్శకంగా నిలిచే వారు ఉపాధ్యాయులని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని టీ సదుం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల లో శనివారం వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరై.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద పిల్లలకు మంచి భవిష్యత్తు గల చదువులను చదివించాలని విద్య అనేది ఉంటే ఏ వృత్తిలోనైనా నైపుణ్యం సాధించ వచ్చు అని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. విద్యను అభ్యసించడానికి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల సహకారం కూడా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా 21 కోట్ల తో గ్రామీణ రహదారుల పనులు నిర్వహించాలన్నారు. అందులో తనకల్లు మండలానికి మూడు కోట్ల రూపాయల తో ఇప్పటికే రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. వేసవిలో ఏ గ్రామంలో అయినా తాగునీటి సమస్య ఉంటే వెంటనే జనరల్ ఫండ్ ఉపయోగించి వాటిని పరిష్కరించాలని ఎంపీడీవో పూల రెడ్డప్ప ఆదేశించారు. అనంతరం స్కూలు ప్రహరీ గోడ పూజా కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. రోడ్డు కావాలని గ్రామస్తులు ఎమ్మెల్యే అని కోరగా వెంటనే స్పందించి ఈ బడ్జెట్ లోనే రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం వెలుగు సిబ్బంది దృశ్యాలువలు, పూలమాలలతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అని సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి ,బాగేపల్లి చలపతి, ఎంపీడీవో పూల రెడ్డప్ప, ఎంఈఓ లు లలితమ్మ, కళ్యాణి, ఏపిఎం జయంతి, ఉపా ధ్యాయులు మురళి స్వామి, శివశంకర్ నాయకులు చంద్రా రెడ్డి, కుంచే నాగేంద్ర, ప్రసాద్, కావిడి ప్రవీణ్ కుమార్, సోంపాలెం నాగభూషణ, మాజీ సర్పంచ్ గోవిందు, ఉస్తినిపల్లి రెడ్డప్ప, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని చూసి కమలం పార్టీ భయపడుతోంది

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కెఎస్ షానవాజ్



**కదిరి, మేజర్ న్యూస్:** భారతదేశం అంటే భిన్నత్వంలో ఏకత్వ మని ప్రపంచ దేశాలు కొనియాడెవని.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మత పిచ్చి ముదిరిం దని.. బిజెపి అవలంబిస్తున్న విధానాలే కారణమని కదిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేఎస్ షానవాజ్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయనతోపాటు పుట్టపర్తి సమన్వయకర్త దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం బిజెపి దేశానికి ఏం చేశారు చెప్పమంటే డైవర్స్ పాలిటిక్స్ కి తెర తీస్తున్నారని విమర్శించారు. నల్లధనం వెలికి తీస్తామని అధికారంలోకి వచ్చారని.. ఆ తర్వాత ఆ ఊసే లేదంటూ ఆరోపించారు. లక్షల ఉద్యోగాలు కల్పి స్తామని ఇచ్చిన మాయమాటలు హామీ నేడు ఏమైందంటే ప్రశ్నించారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం మాయమాటలతో ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని ఆరోపించారు. దేశంలోని ముస్లింలందరూ బిజెపి తెచ్చిన వక్ఫ్ బిల్లు లోని మోసాలను గ్రహిస్తున్నారని తెలిపారు. ముస్లింలకు అనుకూలంగా పోరాడుతున్న ఎంపీ రాహుల్ గాంధీని చూసి బిజెపి పార్టీ భయపడుతోందని తెలిపారు. అందుకే రాహుల్ గాంధీ సోనియా గాంధీ లను నేషనల్ హెరాల్డ్ కేసులో ఇరికించాలని కుట్ర పడుతున్నట్లు ఆరోపించారు. రానున్న రోజుల్లో బిజెపికి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అలా బకాష్, డిసిసి ప్రధాన కార్యదర్శి జైనుల్లా ఫాజిల్, ఆమడగూరు కన్వీనర్ పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, ఓడిసి కన్వీనర్ సురేష్ బాబు, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# అగళిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ




అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ ఆధ్వర్యంలో బడి విద్యార్థులు, మహిళలతో కలిసి పురవీధుల గుండా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో విద్యార్థులు మహిళలతో మానవహారంగా ఏర్పడి మండల ప్రజలతో స్వర్ణాంధ్ర సాధనకు తమ వంతు కృషి చేస్తామని, పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధనలో శ్రమదానం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపునకు అడుగులు వేస్తూ తడి పొడి చెత్త కాకుండా ఇళ్లల్లో ఉండే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి రీసైకిల్ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కావున ప్రజలందరూ గ్రీన్ అంబాసిడర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ జెడ్పిటిసి ఉమేష్, ఎంపీడీవో యాదవేంద్ర, మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్సీ వెంకటేష్ బాబు, హెచ్ఎం వరదరాజు మండల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసిన అనంతరం మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని.. అందరూ తమ వంతు సహకారం అందించాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి ఓ విష్ణు ప్రియ, వాలంటీర్లు అజయ్ కుమార్, చంద్రశేఖర్, తేజస్ నాయక్, వెంకట సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం.. నేలకొరిగిన అరటి పంట



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండలంలోని ఎం అగ్రహారం గ్రామం లో శుక్రవారం నాడు రాత్రి వచ్చిన గాలివాన కు రైతు మల్లికార్జున రెడ్డికి సంబంధించిన ఐదు ఎకరాలు లో సాగుచేసిన 6వేల అరటి చెట్లు దాదాపు సగంభాగం పైగా అరటి గెలల తో సహా నేలకొరిగిపోయి , ఈ సందర్భంగా రైతు దాదాపు అరటి పంట సాగు చేయడానికి సుమారు పది లక్షల దాకా వెచ్చించినట్లు అయితే వర్షం గాలి వాన వల్ల పంట నష్టం వాటిల్ని ప్రస్తుత ధర ప్రకారం సుమారు 30 లక్షల దాకా నష్టం వాటిని రైతు బోరున విలపించారు . రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# నీరు ప్రాణాధారం : డిఎంహెచ్ఓ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు భాగం నందు ఏర్పాటుచేసిన చలివేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ .బి. దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా నందు ఎండ తీవ్రత అధికంగా వున్నదని కావున ప్రజలు కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని, పలుచని కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని, మిట్ట మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్యలో ఎండలో తిరగకుండా ఉండాలని ,తెలిపారు. అదేవిధంగా మంచి నీటిని ఎక్కువగా తాగాలని, మజ్జిగను కూడా ఎక్కువగా తీసుకోవాలని, మనం నివసించే గది ఉష్ణోగ్రతలను కూడా తగ్గించుకోవాలని తెలిపారు. అదేవిధంగా వడదెబ్బకు గురైన వ్యక్తికి చల్లని గాలి అందేలా చూడాలని



మరియు దుస్తులు వదులు చేయాలని తెలిపారు. బాధితుడిని సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలని అన్నారు.

సాధారణంగా మార్చి నుండి జూన్ మధ్యకాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు,డిప్యూటీ డెమో త్యాగరాజు కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ బాబు,విజయ భాస్కర్ రెడ్డి,పవన్ కుమార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**పుట్లూరు,మేజర్ న్యూస్ :**మహిళా వ్యాపార అభివృద్ధికి మరో ముందడుగు,మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలో సెర్ప్,రాష్ట్ర ప్రభుత్వం, ఈజీ మార్ట్ సంయుక్త కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కిరాణా షాపు నిర్వహిస్తున్న, నిర్వహించాలనుకున్న మహిళా సంఘ సభ్యుల ఆర్థిక ఆదాయం పెంచుటకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ మరియు ఈజీ మార్ట్ వారు ఒప్పందం చేసుకోవడం జరిగిందని, పాత కిరాణా షాపుదారులు మొదటి విడతగా 30వేలు, కొత్త కిరాణా షాపు దారులు మొదటి విడతగా 50వేలు కట్టి ఈజీ మార్ట్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పై మొత్తానికి సంబంధించిన సరుకులను ఈజీ మార్ట్ వారు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని





తరువాత దశలో కిరాణా షాపు వారు కావలసిన సరుకులను ఆర్డర్ పెట్టగా ఈజీ మార్ట్ వారు ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా లబ్ధిదారులకు ఆదాయము చేకూర్చడం జరుగుతుందన్నారు. పుట్లూరు మండలంలో 21 షాపులకు గాను 4 లక్షల 45 వేల రూపాయలు మరియు యల్లనూరు మండలం 17 షాపులకు గాను నాలుగు లక్షలు కట్టించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతములో ఔత్సాహిక మహిళలను పారిశ్రామికవేత్తలుగా కావడానికి ఒక మంచి అవకాశమని అన్నారు. ఈ స్టోర్ ల ద్వారా బ్రాండ్ ఐటమ్స్ తెలుస్తాయని మార్కెటింగ్ ధరల విధానం గురించి తెలుస్తుందన్నారు. ఈజీ మార్ట్ ద్వారా సంఘ సభ్యులు తయారు చేసిన ప్రాడక్ట్స్ మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు తయారు చేసిన ప్రాడక్టలు ఈజీ మార్ట్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని. ఈజీ మార్ట్ ద్వారా శిక్షణలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండల ప్రజల నుండి వచ్చిన పలు సమస్యలపై ఫిర్యాదులను ఎమ్మెల్యే శ్రావణిశ్రీ స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఐకేపి సిబ్బంది, పలువురు మహిళా సంఘాల సభ్యులు, కూటమి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయాలి

## - ఏ.నారాయణపురం పంచాయితీలో ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీడీవో

## - పాల్గొన్న పంచాయితీ టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజల ఇళ్లల్లోని వృధాగా ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులను గ్రామల్లోని చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించి అక్కడ. ర్లీ స్లైకింగ్ చేసి... అందులోని విలువైన సామాగ్రిని తిరిగి వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని అనంతపురమ్ ఎంపీడీవో దివాకర్ పేర్కొన్నారు. శనివారం అనంతపురము అర్బన్ నియోజకవర్గంలోని ఏ.నారాయణపురము పంచాయితీలో ప్రజలకు ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దీవస్ కార్యమ్రంలో భాగంగా ఈ వేస్ట్ సేకరణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివాకర్, డిప్యూటి ఎంపీడివో వెంకటనాయుడు, టిడిపి నాయకులు పంచాయితీ మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు డిష్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్ మాట్లాడుతూ ఇళ్లని ఎలక్ట్రిల్ వ్యర్థాలను ప్రజలు బయట ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో అవి హానికరంగా



మారుతుందని, ఎలాంటి ఉపయోగం లేదని...ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి ఈ ఎలక్ట్రికల్ వ్యర్థాలన్నింటిని ప్రజల నుంచి సేకరించడానికి ఈనెల 18,19 కేంద్రాలల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలలో సేకరించిన చెత్త సంపద కేంద్రాలకు తరలించి అక్కడ రీస్లైకింగ్ చేసి...అందులోని విలువైన సామాగ్రిని సేకరించి తిరిగి వినియోగించుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రజలందరు ఈ వేస్ట్ కార్యక్రమం పై అవగాహన పెంచుకుని పంచాయితీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే కేంద్రాల్లో ఎలక్ట్రిల్ వ్యర్థాలను అందచేయాలని ఆయన సూచించారు. టిడిపి నాయకులు పంచాయితీ మాజీ సర్పంచ్, డిష్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. ఈ వేస్ట్ ద్వారా ఇళ్లలోని వృథా ఎలక్ట్రికల్ వస్తువులను సేకరించి తిరిగి వినియోగంలోకి తీసుకురావడం మంచి నిర్ణయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, నారాయణపురం పంచాయితీ టిడిపి నాయకులు ఓబుళపతి, రఘు, వెంకటలక్ష్మి, వరాలు, రజిని పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ముఖ్యం

### - కలెక్టర్ టిఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఇళ్లు, కార్యా లయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువు లను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగిం చడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. పేర్కొన్నారు. మూడో శనివారం సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ శాఖ , నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఇ-వ్యర్థాలపై నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నుండి వై జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, మహిళలతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. వై జంక్షన్ వద్ద విద్యార్థులు, మహిళలతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగు తున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇ-వ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుం దన్నారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు.

అభివృద్ధే

# టిడిపి లక్ష్యం

**బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని జూలకుంట నుండి సుద్దగుంటపల్లికి బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల మునుపు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా జోలకుంట నుండి శుద్ధకుంటపల్లి గ్రామానికి 1 కోటి 50 లక్షలు రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దీపం పథకం కింద మూడు సిలిండర్లు కుట్టు మిషన్ల శిక్షణ తల్లికి వందనం చెరువులకు నీళ్లు మెగా డీఎస్సీ గుంతల లేని రోడ్లు ఎస్సీ వర్గీకరణ మోటార్లకు మీటర్లు లేకుండా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పట్టణాలలో పల్లెల్లో సిసి రోడ్లు తదితర వాటి నన్నిటిని ఒక్కొక్కటిగా అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నామని అదే మా ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలియజేశారు. అంతేకాకుండా పశువుల షెడ్లు సీఎం రిలీఫ్ ఫండ్ త్రాగునీటి సమస్య తదితర వాటి కోసం నిధులు మంజూరు చేస్తూ ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా ప్రజాభివృద్ధి తమ అభిమతంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం మాదని తెలియజేశారు. ప్రస్తుతం భూమి పూజ చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమం త్వరలోనే పూర్తి అవుతాయని వివరించారు. తొమ్మిది నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, గత ప్రభుత్వం అన్ని నిధులు కూడా గద్ద మాదిరి తన్నుకు పోయారే తప్ప ప్రజా అభివృద్ధి చిత్రంలో ఎక్కడా కూడా వారికి చోటు లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రమణారెడ్డి, కన్వీనర్ సిద్ధలింగప్ప, డివి ఆంజనేయులు, శ్రీరాములు, చంద్ర, ఆకుల రమణ, హరే కృష్ణ యాదవ్, డీలర్ రమేష్, రామాంజనేయులు, బాలు, లప్లీ రంగా, శ్రీధర్, ఆంజనేయులు, కృష్ణప్ప, సూర్యనారాయణ, హరి, హేమంత్, రామకృష్ణ, భాను కీర్తి, నాగరాజు, నారాయణ, తదితర కూటమి నాయకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల ఎస్విపియం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాల ప్రిన్సిపల్ భక్తవ త్సలం అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓ లు ఆజాద్, రఘునాథ రెడ్డి మరియు బాల మోహన్ ల నేతృత్వంలో విద్యుత్ మరియు ఎలెక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలపై విద్యార్థులు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వ్యర్తలు హానికరమైన పదార్థాలను కలిగి ఉంటాయని, వాటిని ప్రత్యేక ప్రాంతాలలో డంప్ చేసి జీవరాశులకు మరియు మానవులకు, పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా వాటిని నాశనం చేయాలని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో, మురికి వాడల్లో, పట్టణాలలో ఇటువంటి వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్లో గుర్తుతెలియని వ్యక్తి(32) మృతిచెందాడు. గమనించిన ప్రయాణీకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఆచూకి తెలిసిన వారు 9440796831, 9440552808, 9440732538 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

కె.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వాహణ కార్యక్రమము

- వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ-వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం ను ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా బి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్, డాక్టర్ ఎస్ చిట్టెమ్మ అధ్యక్షతన నిర్వహించడ%శీ% జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ డా ఎస్ చిట్టెమ్మ మాట్లాడుతూ ఆధునిక భారత దేశంలో శాస్త్ర సాంకేతిక రంగం లో ప్రపంచదేశాలతో పోటీపడుతుందని తెలిపారు. వాటినుండి వచ్చే వ్యర్థాల నిర్వహణను మనం ప్రతి ఒక్కరు వాటిని ఏవిధంగా తొలగించి ఎక్కడకు పారవేయలని అవగాహనను కల్గివుండి, వాటి నుండి మనకు కలిగే దుష్పరిణమాలను ముందే గ్రహించి పర్యవరణ సమతుల్యతను పాటించాలని తెలియచేశారు. అనంతరం డాక్టర్ బి గోపాల్ నాయక్ మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ప్రపంచ పర్యావరణ శాఖ అధ్వర్యంలోని నినాదం "ప్రపంచవ్యాప్తంగా ఆలోచించండి, స్థానికంగా వ్యవహరించండి" ను గుర్తుచేసుకోని పర్యావరణ హానిని తగ్గించడానికి, విలువైన పదార్థాలను తిరిగి పొందటానికి సేకరణ, సార్టింగ్, రీసైక్లింగ్, సురక్షితమైన పారవేయడం వంటి విస్మరించిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలను బాధ్యతాయుతంగా నిర్వహించే ప్రక్రియను ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు.

పర్యవరణాన్ని కాపాడుకొనే బాధ్యత ప్రతిఒక్కరి పై వుందని తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డా ఎస్. చిట్టెమ్మ, ఎ. కిరణ్ కుమార్, డా.బి త్రివేణి, డా ఎస్. షమీఉల్లా, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, ఎం. పుష్ప, టి.సరస్వతి, బి ఆనంద్, జి.మీనా, జి. ధనుంజయ, ఎస్. సరస్వతి మరియు బి.నల్లమ్మ, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




వక్ఫ్ బోర్డు నూతన సవరణ

# చట్టంను వెంటనే రద్దు చేయాలి

**సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగానికి విరుద్ధంగా, లౌకిక రాజ్య ఆశయానికి తూట్లు పొడుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ - 2025 తక్షణమే రద్దు చేయాలని, ధర్మవరంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ముస్లిం సోదరులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం ను సిపిఐ నాయకులు తెలిపారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఈ బిజెపి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి అనేది ఉంటే ప్రజల అభివృద్ధి మీద దృష్టి సాధించి, ప్రజల సమస్యలు తీర్చే విధంగా పనిచేయాలని, అంతేగాని కులాలకు, మతాలకు చిచ్చుపెట్టే విధంగా రాజకీయాలు చేస్తే మాత్రం సహించేది లేదని ముస్లిం సోదరులకు న్యాయం జరిగేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీగా వారి పోరాటాల్లో పాల్గొని నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడగ వెంకటనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, ఆదినారాయణ, మహిళా సమైక్య తరపున లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, గోవిందరాజులు, లక్ష్మీనారాయణ, ఆర్గనైజేషన్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామకృష్ణ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య నాయకులు బలరాం గుప్తా తల్లీ తండ్రుల జ్ఞాపకర్తం మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిర్యానికి ముఖ్య అతిథులుగా శ్రీసత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ మరియు శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జియం శేఖర్ రెడ్ క్రాస్ కార్యదర్శి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ బ్రహ్మ కుమారి మాత ఉమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ దేశంలోని 140 కోట్ల మందిలో కేవలం 37% శాతం మాత్రమే అర్హులైన బ్లడ్ డోనర్స్ ఉన్నారు కానీ కేవలం 10% లోపు మాత్రమే బ్లడ్ డొనేట్ చేస్తున్నారు. హాస్పిటల్ కు వెళ్లే ప్రతి 100 లో 7 మందికి బ్లడ్ అవసరం ఉంటుంది. ఒకరు రక్త దానం చేస్తే 4 గురు ప్రాణాలు కాపాడిన వారవుతారు.పురుషులు ప్రతి 2 లేదా 3 నెలలకు ఒకసారి మహిళలు 4 లేదా 5 నెలల కు ఒకసారి రక్త దానం చేయవచ్చు. అందుకే రక్త దానం చేయండి - ప్రాణ దాతలు అవ్వండి ఆయన అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమము ఏర్పాటు చేసిన బలరాం గుప్తాకి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.



## రేషనలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలి..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లెయిములకు సంబంధించిన అంశాలపై చేసిన ధరఖాస్తుల స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొనే అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసు గల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల రేషనలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలన్నారు. దీనికోసం ముందుగానే ఆయా పార్టీలు తమ ఏజెంట్ల ద్వారా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వివరాలను సేకరించి సన్నద్ధంగా ఉంటే ప్రక్రియను సులువుగా పూర్తి చేయవచ్చునని సూచించారు.

## వక్ఫ్ ఆస్తులపై స్టేటస్ కో విధించడం హర్షనీయం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్

అనంతపురము రూరల్ మేసర్ : వక్ఫ్ ఆస్తులపై స్టేటస్ విధిస్తూ, వక్ఫ్ బోర్డులు, కౌన్సిల్లలో నియామకాలకు అనుమతి నిరాకరిస్తూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ చట్టం 2025 చట్టబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లకు గాను, 5 పిటిషన్లు పై సుప్రీంకోర్టులో రెండో రోజు విచారణలో వక్ఫ్ బోర్డు, లేక కౌన్సిల్లలో ముస్లింమేతరులను సభ్యులుగా నియమించవద్దని సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ పివి సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథంతో కూడిన త్రిసభ్య ధర్మాసనం తేల్చి చెప్పిందన్నారు. వక్ఫ్ బై యూజర్ సహా వక్ఫ్ చెందినవిగా డీనోటిఫై చేయొద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించిందన్నారు. మే 5న విచారణ జరుగుతున్నందున అప్పటివరకు స్టేటస్కో పాటించాలని ఆదేశించిందన్నారు. వక్ఫ్ సవరణ చట్టం ఉపసంహరించుకునేంతవరకు పోరాటం ఆగదని జాఫర్ హెచ్చరించారు.

## ఈ-వ్యర్థాల హానికరంపై ఎస్వీ కళాశాల విద్యార్థులకు అవగాహన




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఈ-వ్యర్థాలతో మానవాళికి హానికరమని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఎలక్ట్రానిక్,ఈ-వ్యర్థాలపై అవగాహన నిర్వహించారు.అనంతరం చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ రోజుకో కొత్తరకం ఎలక్ట్రానిక్ ఉపకరణం ప్రపంచానికి పరిచయం అవుతుండంతో ప్రజలు కంప్యూటర్లు, సెల్ఫోన్లు, టీవీలు, ఛార్జర్లు, బ్లూటూత్ లు, ల్యాప్టాప్లు, బ్యాటరీలు, ఫ్రిజ్లు తదితరాలను అధునాతన ఫీచర్ల పేరిట ఎప్పటికప్పుడు మార్చేస్తూ కొత్తరకాలను కొనేస్తున్నారు. దీంతో పాతవాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి తిరిగి వినియోగించకుండా వృథాగా పారేస్తుండటంతో సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రసాద్ ఎస్ఎన్ఎస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు,ఏవో శ్రీనాథ్, జాతీయ సేవ పథకం పిఓలు జి.ఆనంద్ బాబు ,యస్.పురుషోత్తం, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్‌పై విద్యార్థులతో ప్రతిజ్ఞ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీలోని సిండికేటర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌పై పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ రఫి శనివారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను విద్యార్థులు అలవార్చుకోవాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజినేయులు, సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు నాగరాజు, బుల్లెట్ రఫి, మంజు, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలి

### - ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి



**కదిరి రూరల్ , మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గ పరిధిలోని నంబులపూలకుంట మండలంలో సోలార్ కంపెనీల కోసం భూములు కోల్పోతున్న గ్రామా లలో రెండు రోజుల పాటు ఏపీ రైతు సంఘం బృందం పర్యటించింది. శనివారం కదిరి రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరి, జంగాలపల్లి పెద్దన్న పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అత్యల్ప వర్షపాతం, కరువు, కాటకాలకు నిలయంగా వున్న శ్రీ సత్యసాయి జిల్లాలో తాగు, సాగు కు ప్రధా న నీటి వనరు హంద్రీ నివా, జిల్లా అవసరాలకు తగ్గట్టుగా నీటిని కేటాయించగా పోగ, ప్రధాన కాలువను కాంక్రిట్ లైనింగ్ చేయడం వలన జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం చేసినట్టే ఆరోపించారు. లైనింగ్ పనుల వలన భూగర్భ జలాలు అడుగంటి బోర్లను నమ్ముకుని, వాణిజ్య పంటల పై ఆధారపడే రైతులకు నష్టం వాటిల్లుతుంది. కూటమి ప్రభుత్వం కళ్లు తెరచి, కాలువను వెడల్పు చేసి, పిల్ల కాలువల ద్వారా చెరువు లన్నింటిని నీటితో నింపాలన్నారు. జిల్లాలోని నంబుల పూలకుంట , మడకశిర, రొద్దం, పుట్టపర్తి తదితర ప్రాంతాలలో సోలార్ విద్యుత్ కోసం సుమారు 30 వేల ఎకరాలు సేకరిస్తున్నారు. కార్పొరేట్లకు లాభాలు తప్ప, రైతులకు నష్టాలు, కష్టాలు నని తెలిపారు. రైతుల ఆమోద్య యోగం లేని సోలార్ కోసం భూసేకరణ ఆపాలన్నారు.మామిడి తోట రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, మార్కెట్ సౌకర్యం కల్పించాలి. క్రాప్ లోన్ల రెన్యువల్ ను, అసలు కాకుండా వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేయాలి, స్కేల్ అఫ్ ఫైనాన్స్ ఎకరాకు 50 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎన్.పి మండల నాయకులు సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మండల అబివృద్ధి అధికారి శ్రీ వెంకట రంగారావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రదాన రహదారిలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ మోహన్ జెండా ఊపి ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. జెడ్ పి హై స్కూల్ నుంచి అమ్మ వారి శాల కూడలి వరకు ర్యాలీ సాగింది, అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. శ్రీ వెంకట రంగారావు మాట్లాడుతూ శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలన్నారు. పారిశుధ్యం, స్వచ్ఛత, అవినీతి నిర్మూలనలో అధికారులు, ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలన్నారు. ఈ ఓ ఆర్ డి విజయ శేఖర్ నాయుడు మాట్లాడుతూ శుభ్రత మీద ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్లాస్టిక్‌ని ప్రతి ఇంటి, పరిసరాలలో వాడకుండా చూడాలన్నారు. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలని కోరారు. పంచాయతి సెక్రటరీ రిజ్వాన్ బేగం మాట్లాడుతూ ప్రతి ఇంటికీ చెత్త సేకరణ వాహనాలు వస్తున్నాయని, వేరుచేసి వారికి ఇవ్వాలని చెప్పారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగించకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎండిఓ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించి, గుడ్డ బ్యాగులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాల అనర్థాలను అడ్డుకుందాం..



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రస్తుత నాగరిక ప్రపంచంలో ఆధునిక సాంకేతిక ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరిగిపోతోందని, వాటి తయారీ, వాటిలో వినియోగించి పరికరాలు మూలకాలు వాటి కాల వ్యవధి దాటాక ఎలక్ట్రానిక్ వ్యర్థాల మారి మానవ మనుగడకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. భవిష్యత్తులో వాటి వలన సంభవించే చెడు ఫలితాలను అరికట్టడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ మనోహర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ మానవ సమాజాభివృద్ధికి, సుఖవంతమైన సులభతరమైన జీవన విధానానికి, ఆధునిక సాంకేతికంగా అభివృ ద్ధికి వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరాలు, దైనందిన జీవన విధానంలో వినియోగించి మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలు, ఫ్రిడ్జు, కూలర్లు వంటి పరికరాల తయారీలో వినియోగించే ఎలక్ట్రా నిక్ వస్తువులు వాటి కాల వ్యవధి తీరాక ఎలక్ట్రానిక్ వ్యర్థాలు గా కుప్పలు తిప్ప లుగా నిలువ పేరుకు పోతున్నాయని, వాటిని తిరిగి వినియోగించుకోవడం, కోసం ప్రభుత్వం ప్రత్యేక సేకరణ కార్యక్రమం చేపట్టిం దన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో కొన్ని పునర్వినియోగానికి వినియోగపడుతున్న అవకాశం లేని కొన్ని పరికరాలు వ్యర్థాలుగా మారుతున్నాయన్నారు, వీటిని పునర్ వినియోగానికి అవకాశం లేకపోవడంతో అవి భూమిలో చేరుతున్నాయని, త ద్వారా భూసారం తగ్గడం, నీటిలో కలవడం వలన నీటి కాలుష్యం పెరగడం, వాతావరణంలో చేరి వాతావరణ కాలుష్యానికి, మానవ ఆరోగ్యానికి ప్రమాద కరంగా మారుతున్నాయని, వాటి నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా చేపట్టాలన్నారు. ప్రభుత్వం సైతం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి చంద్ర యుడు, పంచాయతీ సెక్రటరీ మంజుల, ఏపిఎం హేమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పురవీధులలో ర్యాలీ నిర్వహించి, జాతీయ రహదారిపై మానవహారంగా నిలచి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం వలన ఏర్పడే చెడు ఫలితాల గురించి నినాదాలు చేశారు.

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూష్ : పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలని, వక్స్ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన ముసుగులో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు తాళంకి వెంకటరత్నం కార్యదర్శివిశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కలిసి వినతపిత్రం అందచేశారు. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ గవర్నమెంట్ ని భర్తరఫ్ చేయాలని అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని పరిస్థితులను అదుపు చేయాలన్నారు. మెజారిటీగా ఉన్న హిందూ దేశంలో అరాచకాలకు మద్దతు తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలో హిందూ సమాజం చమర గీతం పాడే సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయన్నారు. బెంగాల్లో దాడుల చేస్తున్న వారందరూ బాంగ్లాదేశ్ నుండి వచ్చిన రోహిన్యాలేనని, అక్కడ ప్రజలు చెప్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోనేటి వెంకటరమణ,గో రక్షా ప్రముఖ సోమశేఖర్, కిషోర్ , రవి సురేంద్ర , వెంకటరాముడు, ప్రదీప్ , సురేంద్ర, లతోపాటు విహెచ్పి కార్యకర్తలు పాల్గొన్నారు



# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించండి

## - 6 ఏళ్లు గడుస్తున్న రెగ్యులరైజ్ చేయని వైనం
## - జీతభత్యాల కోసం పోరాటాలతో తీవ్ర అవస్థలు
## - తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండని నిరసన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ లోని నేషనల్ హెల్త్ మిషన్ కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సంబంధించిన మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం శనివారం జిల్లా వైద్య ఆరోగ్యయ శాఖ కార్యాలయం ఎదుట చేపట్టిన శాంతియుతమైన నిరసన కార్యక్రమం లో భాగంగా మా జిల్లా పరిధిలో దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. తమ ప్రధాన డిమాండ్ లైన ఆరేళ్లు సర్వీస్ పూర్తి చసిన వారికి సర్వీస్ లను క్రమబద్ధీకరించాలని కోరారు. నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులతో సమానంగా తమకు 23% ఇంక్రిమెంట్ అందించాలని కోరారు. ప్రతినెల జీతం తో పాటు ఇన్సెంటివ్ అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఏటా 5% ఇంక్రిమెంట్ పెంచాలన్నారు. ఆర్థికపరమైన ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సత్య కుమార్ యాదవ్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు చొరవ చూపాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించేం తవరకు న్యాయపరమైన శాంతియుతమైన నిరసనను కొనసాగిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గణేష్, గౌరీ, షిబా, దివ్య, సుభాన్, హరినాథ్ రెడ్డి తో పాటు జిల్లా నలుమూలల నుంచీ వచ్చిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# హంస వాహనంపై అమ్మవారు

## - ముగిసిన చౌడేశ్వరి ఉత్సవాలు



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు హంస వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేక వాహనంలో అలంకరిం చారు. ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. హంస వాహనం కార్యక్ర మాన్ని గాజులపల్లి కి చెందిన దివంగత ముదిగుబ్బ సుబ్బ రాయప్ప కుటుంబ సభ్యులు శాంతమ్మ, నితిన్,బాలకృష్ణ,తేజెస్ లు ఉత్సవ కార్య నిర్వాహకులు గా వ్యవహరిం చారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో పూలు, విద్యుత్ లైట్ల తో అలంకరించారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులు భక్తుల కోసం , చెక్కభజన, కోలన్న లు, ఏర్పాటు చేసి భక్తి పాటలు పాడుతూ భక్తులను హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన వరకూటి నాగలక్ష్మి అనే మహిళ అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాగులగుడ్డం దాసరి వెంకట రమణ గురుగుంట్ల గ్రామానికి వెళ్లి వరకూటి నాగలక్ష్మి మృతదేహానికి నివాళు లర్పించారు. మృతురాలి భర్త వరకూటి పెద్ద ఆంజనేయులకు పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# కదిరి నారాయణ పాఠశాల వార్షికోత్సవం

## - వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: నారాయణ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీ సత్య సాయి జిల్లా, అనంతపురం జిల్లా ల నారాయణ పాఠశాల ఏజీఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో మదనపల్లి రోడ్డులో గల పివిఆర్ ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ హాజం య్యారు. కదిరి నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ ఈ వేడుకలను అత్యంత ఆనందంగా ఆరంభించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వేడుకలకు హాజరై వారి పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు సైతం వేషధారణ, అలంకరణ ఏర్పాట్లను నిర్వహించి తమ తమ పిల్లల ఆటపాటల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించడానికి దోహదపడ్డారు. అనంతరం నారాయణ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలు అంబరాన్ని అంటాయి. తొలుత శాస్త్రీయ నాట్య విన్యాసాలు విద్యార్థిని విద్యార్థులు తమ తమ ఆటపాటలతో ఎంతగానో అలరించగా పిదప సినిమా నేపద్య పాత పాటలు మాస్ తరహా పాటలు పిల్లలు ఎంతగానో అలరించాయి. శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్య తో పాటు విశేషమైన కళా నైపుణ్యం రూపొం దించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఉన్నత విద్యకు దోహదపడే విధంగా విద్యను అభ్యసించడమే కాకుండా విద్యార్థుల పట్ల కళా నైపుణ్యతను ప్రేరేపించడం లో నారాయణ పాఠశాల లకు వారికి వారే సాటి అన్నారు. రానున్న పోటీ ప్రపంచంలో నారాయణ పాఠశాలల ప్రతిభ అగ్రస్థానంలో నిలిచే విధంగా కదిరి నారాయణ పాఠశా లల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పాత్ర ఎంతైనా ఉందని ప్రశంసించారు. పిల్లలకు విద్యతో పాటు విషయం తో కూడిన విద్యాభ్యాసం ఎంతో అవసరమని తెలిపారు అనంతరం కార్యక్రమంలోని ప్రతిభవంతులైన విద్యార్థిని విద్యార్థు లకు ప్రశంస పత్రాలను అందజేశారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు అందించారు. నారాయణ పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ సాయి రెడ్డి, జిల్లా నారాయణ పాఠశాల సిబ్బంది ,కదిరి, నారాయణ పాఠశాల ప్రోగ్రామ్ ఇన్చార్జ్ రెడ్డి హరిత, కదిరి నారాయణ పాఠశాల అకాడమిక్ డీన్ జీవి ఇష్టపడుతున్న రెడ్డి, ఏవో జక్రియ, వైస్ ప్రిన్సిపల్ నియామత్, ఈ కిడ్జ రాసినేని హరిత తదితరులు పాల్గొన్నారు.

# 30 లోపు రైతులకు యంత్రీకరణ పరికరాలు అందచేయాలి

## - జిల్లా వ్యవసాయాధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** యంత్రీకరణ పథకం కింద 2024-25 సంవత్సరానికి గాను జిల్లాలో రైతుల నుంచి ఈనెల 24 లోపు ధరఖాస్తులు తీసుకుని...30వ తేదీ లోపు 50శాతం రైతు వాటా చెల్లించిన వారందరికి పరికరాలు పంపిణి చేసి..రాయితీ కోసం ప్రతిపపాదనలు పంపించాలని ఏడిఏలు, ఏవోలకు జిల్లా వ్యవసాయా ధికారిణి యూ.ఉమామహేశ్వరమ్మ ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆమె ఏడిఏలు, ఏవోలతో జిల్లా వ్యవసాయాధికారిణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ యాంత్రికరణ పథకం కింద జిల్లాకు రూ. 3 కోట్లు కేటాయించగా.. ఇప్పటి వరకు రూ 1.7 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మిగిలిన మొత్తాన్ని ఈనెల 24 లోపు పూర్తి చేయాలన్నారు. కిసాన్ డ్రోన్ గ్రూప్ సిహెచ్‌సి కింద జిల్లాకు 35 డ్రోన్లను కేటాయించారని, ఇప్పటివరకు 25 గ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలిన గ్రూపులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విధంగా ఏర్పాటు చేసిన గ్రూపు బ్యాంకులో గ్రూప్ అకౌంట్ ఓపెన్ చేసి 50% రైతు వాటాను



చెల్లించాలని మిగిలిన 50 శాతం బ్యాంకు లోన్ కొరకు దరఖాస్తు చేయాలని ఆదేశించారు. జిల్లాఈ సంవత్సరంలో మొదటినుంచి ఎరువుల అందుబాటులో ఉంచాలని, అన్ని ఎరువుల షాపులు తనిఖీ చేసి ఎంఆర్‌పి ధరలకే విక్రయించేలా చూడాలని, రైతు కు కావాల్సిన ఎరువులు అందుబాటలోకి తీసుకురావాలన్నారు. ఏపీఎఫ్ ద్వారా రైతులు రిజిస్ట్రేషన్ కూడా త్వరగా తిను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా రేష్మి కాలంలో పంటల సాగు చేసి ఉంటే ఈ పంట ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. ఇంకా పలు అంశాలపై ఏడిఏలు, ఏవోలతో ఆమె సమీక్షించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎస్పి వి.రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ వి.రత్న నిర్వహించారు. ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్త చెదారాన్ని , పిచ్చి మొక్కలను ,తొలగించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశు భ్రత తో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎస్పీతో పాటు, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ ఐ,లు మహేష్, వలి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, డి టి ఆర్ బి సిఐ సతీష్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్ , ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రదీప్ సింగ్ , ఏఎస్ఐ శ్రీరాములు, ఏఆర్ సిబ్బంది , డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం ఉదయం 9. 30 నిమిషాలకు బస్టాండ్ కూడలిలో జరుగు పుట్టినరోజు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ రాజశేఖర్, తెలుగు యువత అధ్యక్షులు గుప్తా ప్రసాద్ లు తెలిపారు. వేడుకలకు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

# పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధి లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటిదిన్నే శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శుద్ధి ప్రత్యేక అలంకరణ, అర్చనలు అభిషేకాలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు పూజల అనంతరం స్వామివారికి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

### - డిఎంహెచ్ఓ డాక్టర్.ఈ.బి.దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వచ్ఛత హి సేవ ,స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతి మూడవ శనివారం తలపెట్టిన కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణము నందు,డి.ఎం. అండ్ హెచ్.ఓ డాక్టర్ ఈ బి దేవి. , సిబ్బంది ఆవరణ ము నందు ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తీసివేసి శు భ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రత మనందరి బాధ్యతని పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందని తెలియపరిచారు పరిసరాలు పరిశుభ్రత వల్ల అంటువ్యాధులతో పాటు అనేక రకాలైన వ్యాధులు నివారించవచ్చని అలాగే దోమల నివారణ సాధ్యపడుతుందని దోమల వల్ల వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చని తెలియపరిచారు .స్వచ్ఛమైన నీరు గాలి, వాతావరణం మానవుని ఆరోగ్యానికి మూలమని తెలియపరిచారు. అలాగే జిల్లా వ్యాపితంగా వున్నఅన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్న దని ఒక ప్రకటనలో తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణస్వామి , ఏవో గిరిజ మనోహర్ రావు,డెమో త్యాగరాజు,శ్రీనివాసులు, కార్యాలయం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి



అమరాపురం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కాచికుంట గ్రామానికి చెందిన మంజునాథ్ (31)అదే గ్రామానికి చెందిన అంగడి ఈరన్న పొలంలో శనివారం మధ్యాహ్నం ట్రాక్టర్ తో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

## బజాజ్ ఫైనాన్స్ కలెక్షన్ ఏజెంట్ పైన కొడవలితో దాడి



పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలంలో బజాజ్ పర్సనల్ ఫైనాన్స్ ఏజెంట్ మీద కొడవలితో దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోడిగెనహళ్లి పంచాయతీలో గోవిందరాజు అవెంజర్ ఫుడ్ ప్లాజా (ఫాస్ట్ ఫుడ్ సెంటర్) నిర్వహిస్తున్నాడు. గత సంవత్సరం ఆగస్టు నెలలో బజాజ్ పర్సనల్ లోన్ 43000 తీసుకున్నాడు ఈఎంఐ రూపంలో నెల నెల చెల్లించాల్సి ఉంది. కంపెనీ తరఫున అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తుంది అని హిందూపురంలోని ఎం ఎఫ్ రోడ్డులోని బజాజ్ ఎలక్ట్రికల్ ఆఫీస్ దగ్గరకు వెళ్లి పరిగికి చెందిన బాలాజీతో ఆఫీసులో గొడవ చేశాడు. శనివారం ప్రతిరోజు లాగే బజాజ్ ఆఫీస్ కు బాలాజీ వెళుతున్న సమయంలో అడ్డగించి కొడవలితో దాడి చేశారు ఈ ఘటనలో బాలాజీ తీవ్రంగా గాయాల పాలయ్యాడు. అనంతరం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కొడవలితో దాడి చేసిన గోవిందరాజును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ సాకారంలో నరేంద్ర మోడీ, చంద్రబాబుల సహకారం మరువలేనిది



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం మరవలేనిదని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాదిగలకిచ్చిన ఎన్నికల హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయడం కోసం ఆర్డినెన్స్ విడుదల చేసిన సందర్భంగా ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎం ఈ ఎఫ్, ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బందారు శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్ల పాటు తన జీవితాన్ని త్యాగం చేస్తూ నిబద్ధతతో పనిచేసిన ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ కు మాదిగ జాతి రుణపడి ఉంటుందని, ఉద్యమాల్లో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు, 30 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం ఉద్యమంలో పనిచేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఈ వర్గీకరణ ఫలితం అంకితమిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బందారి కదిరప్ప, ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్, యువసేన జిల్లా అధ్యక్షుడు బానాసి శీనా, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, గంగన్న, నాయకులు మీసాల నాగభూషణ, నారాయణస్వామి, సాకే పెద్దన్న, ఎస్కే యూనివర్సిటీ నాయకులు నారాయణ, సంజీవ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు వెంకటేష్, నాగరాజ్, యువసేన నాయకులు నరేంద్ర, ఓబులేసు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏపీఎంసీఏ ఉద్యోగుల ధర్నా..

### - సమస్యలు పరిష్కరించకుంటే శాంతియుతంగా నిరసనలు ఉధృతం చేస్తాం..

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీసత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిహెచ్ఓ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ / కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపిఎంసిఏ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులంతా కలిసి జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పుట్టపర్తి తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ తదితరులు హాజరై వారికి మద్దతు తెలిపారు. వారిని లోపలికి రానివ్వకుండా పోలీసులు గేటు దగ్గరే అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్వోలు మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ 6 సంవత్సరాలు దాటిన సిహెచ్ఓ లను క్రమబద్ధీకరించాలి, ఎన్ఎంహెచ్ లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% హైక్ మరియు 5% శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ కూడా ఇవ్వాలన్నారు. ఒక్కొక్కరు సంవత్సరానికి 69 వేల రూపాయలు నష్టపోతున్నామని పేర్కొన్నారు.



ఆర్థికమైన , ఆర్థికేతర సమస్యలను తీర్చేవిధంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్ లను తీర్చేవరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించి ఇన్సెంటివ్ లు సకాలంలో చెల్లించి,వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీఏ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షురాలు చందన, ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు సందీశ్వర్,ఉమాదేవి, ట్రెజరర్ వేణుగోపాల్ నాయక్, కో-ట్రెజరర్ రమ్య జయతేజ నాయక్,తదితర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

### - మొక్కలు నాటిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

### - స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి వైద్య విద్యార్థి శ్రమించాలి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రం మనకేమిచ్చిందని కాదు మనం ఈ రాష్ట్రానికి ఏమి ఇచ్చాము అని ప్రతి ఒక్కరూ ఆలోచించి, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకి ప్రతి వైద్య విద్యార్థి పాటుపడాలని తెలిపారు. మన పరిసరాలతో పాటు చుట్టూ ఉండే పరిసరాలను సామాజిక బాధ్యతతో పరిశుభ్రంగా ఉంచుకోవా లని, ఆరోగ్యం పట్ల, పరిశుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాలను సమాజంలోని ప్రజలందరికీ అందించాలని తెలిపారు. తర్వాత ఎన్ ఎస్ ఎస్ స్మృతి వనం పార్కులో వైద్య విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ చీపురు చేతబట్టి పరిసరాలను శుభ్రపరిచారు. తర్వాత జామ ,సపోటా తదితర మొక్కలను విద్యార్థులతో కలిసి నాటారు. అలాగే ఎలక్ట్రికల్ వ్యర్థ పదార్థాలను వివిధ షాపులు ఇళ్ల నుంచి సేకరించి రీసైక్లింగ్ కి




ఇవ్వాల్సిందిగా విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, ఆచార్య డాక్టర్ సరళ, అనాటమీ ప్రొఫెసర్ ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, ఇతర వైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ రేణుక, డాక్టర్ సహజీర్, డాక్టర్ పునర్జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహా నాయక్, శానిటేషన్ సూపర్వైజర్ హరీష్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ర్యాలీ



నల్లమాడ, మేజర్ న్యూస్ :స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ కార్యక్రమం పై శనివారం మండల స్థాయి అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లమాడ మండల స్థాయి అధికారులు హాజరై స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రతి ఒక్కరి నిత్య జీవితంలో భాగస్వామ్యం కావాలని కోరారు. విస్మరించబడిన ఎలక్ట్రానిక్, విద్యుత్ పరికరాలైన కంప్యూటర్ సెల్ ఫోన్లు డివైస్ లు కేబుల్ వైర్లు ఫ్రిడ్జ్ ఏసీలు టీవీలు ల్యాప్ టాప్ మొదలగు వాటి నుండి బ్రోమినేటెడ్ జ్వాలా నిరోధకాలు, కాడ్మియం,సీసం వంటి విషపూరిత భారీ లోహాలు ఉండడం వల్ల అవి పర్యావరణానికి చాలా హానిక రంగా తయారవుతున్నాయి. ఈ విష పదార్థాల వల్ల మొక్కలు నాశనం కావడం, భూగర్భ జలాలు కలుషితం కావడం వాయు కాలుష్యం జంతు వులు, మానవుల ఆరోగ్యం పైన కూడా వీటి యొక్క ప్రభావం అధికంగా ఉంటున్నది. వీటి యొక్క ప్రాధాన్యతను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ చేపడుతున్నాయి. కాబట్టి ప్రజలందరూ కూడా వీటిని బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని మానవుల, జంతువుల ఆరోగ్యాలను కాపాడుటకు తమ వంతు సహకారం అందించాలని మండల స్థాయి అధికారులు కోరారు. అంతేకాకుండా ఇందులో సీసం, జింక్, బేరియం లాంటి మానవ ఆరోగ్యానికి హాని కలిగించే విష పదార్థాలు ఉండటం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ డయేరియా, ఆకలి మందగించడం, కండరాలు, కడుపు నొప్పి లాంటి దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని వారు తెలిపారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరవ రోజు అగ్నిమాపక వారోత్సవాలు

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం అగ్ని మాపక అధికారులు తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి, స్థానికులకు కరపత్రాలు అందజేశారు. అనంతరం ఆసుపత్రి ప్రాం గణంలో అగ్నిమాపక వాహనముతో వివిధ అగ్ని ప్రమాదాలపై మంటలు ఆర్పే పద్ధతులను డెమో ద్వారా సిబ్బంది ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడక శిర అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ విజయ్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది, డా.నరేష్, ఆసుపత్రిసిబ్బంది, కదిరేపల్లి సర్పంచ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

